విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 21 మార్చి 2025 8 పేజీలు

అంతా కల్తీమయం

తింటే రోగాలే

- జిల్లాలో విచ్చలవిడిగా రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు
- నాణ్యత లేని వస్తువులతో ఆహార పదార్థాలు తయారీ
- వాడిన నూనెలు పదే పదే వినియోగం
- వ్యాధుల బారిన ప్రజలు
- జిల్లాలో తనిఖీలు నామమాత్రం



విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల :

మేడి పండు చూడు మేలిమై ఉండు పొట్ట విప్పి చూడు పురుగులుండూ అన్న చందంగా హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో రంగులతో కనిపించే ఆహార పదార్థాలు చూడటానికి నోరూరించే విధంగా ఉన్నా తినిన వెంటనే పలు ఆరోగ్య సమస్యలతో తంటాలు పడే పరిస్థితి నెలకొంది. జిల్లాలో ఇటీవల కాలంలో విచ్చలవిడిగా రెస్టారెంట్లు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఏర్పడుతున్నాయి. వీటిల్లో ఆహార పదార్థాలు తయారీ దగ్గర నుంచి విక్రయించే వరకు అంతా కల్తీమయంగా కనిపిస్తుంది. రెస్టారెంట్లలో నిల్వ ఉంచిన ఆహారాన్ని వడ్డించడం, కుళ్లిన మాంసాలకు రంగులు అద్ది విక్రయించటం జరుగుతుంది. ఆహార ప్రియుల ఇష్టాలను ఆసరాగా చేసుకుని రుచి మాటున ప్రజా ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు తినటం వలన ప్రజలు అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు.

- జిల్లా వ్యాప్తంగా అనేక రెస్టారెంట్లు హోటళ్లు , రోడ్డు మార్జిన్ దుకాణాల్లోనూ అన్ని ప్రాంతాల్లో విక్రయించే ఆహార పదార్థాల్లో చూద్దామన్న నాణ్యత కనిపించడం లేదు. జిల్లాల పరిధిలో అనుమతులతో నడుస్తున్న రెస్టారెంట్లు, హోటల్స్ కంటే అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న మిగతా 2 లో ...

'రైల్వే రేక్' రాకతో బాపట్ల అభివృద్ధి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాకు రైల్వే రేక్ మూమెంట్ రావడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. గురువారం స్థానిక బాపట్ల రైల్వే స్టేషన్‌లో రైల్వే రేక్ లోడింగ్, అన్ లోడింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కొత్త రైల్వే రేక్ రావడంతో జిల్లా రూపురేఖలు మారతాయన్నారు. బాపట్ల జిల్లాలో ఇప్పటికి విద్యాసంస్థలు, టూరిజం ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. బాపట్ల జిల్లాకు రోడ్డు మార్గం, రైల్వే మార్గాలు అనుసంధానంగా ఉన్నాయన్నారు. గతంలో చీరాల మిగతా 2 లో ...

జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యేలు

2 లో..

ముస్లింలకు అండగా ఉంటా...

- ఆరు నెలల్లో ఒంగోలు రూపురేఖలు మారుస్తా
- పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం
- ముస్లింలకు రంజాన్ తోఫా అందించేందుకు చర్యలు
- ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే దామచర్ల

2 లో

- విశాలాంధ్ర, ఒంగోలు :

ఇద్దరు చిన్నారులు చెరువులో పడి మృతి

2 లో..

మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

- స్మార్ట్ మీటర్స్ బిగింపు నిలిపి వేయాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు :

రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ బిగింపు ప్రారంభం అయిన నేపథ్యంలో మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ.పి. విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఒంగోలులో ఏడు డివిజన్ల పరిధిలోని మీటర్ రీడర్స్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటీ ఎస్.ఇ.కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెంటనే స్మాట్ మీటర్లు బిగింపు ప్రక్రియ ఆపివేయాలని, గత 15సంవత్సరాల నుండి మీటర్ రీడర్స్ పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రతకు సమస్య ఏర్పడిందని తెలిపారు. స్మార్ట్ మీటర్ల బిగింపు వలన దాదాపు 15 సంవత్సరాలుగా మీటర్ రీడర్స్‌గా పనిచేస్తున్న కార్మికుల ఉపాధికి గండి పడుతుందన్నారు. ఎన్నికల ముందు నారా లోకేష్ ఎట్టి పరిస్థితుల్లో స్మార్ట్ మీటర్లు బిగించేది లేదని హామీ ఇచ్చి అందుకు భిన్నంగా ఇప్పటికే కార్యాలయాలకు, చిన్నచిన్న పరిశ్రమలకు స్మార్ట్ మీటర్లు బిగించి ప్రస్తుతం ఇండ్లకు కూడా బిగించే ప్రయత్నం చేయటం అన్యాయం అన్నారు. పీస్ రేట్ కింద వారికిచ్చే రేటులో కూడా కార్మికుల నుండి కాంట్రాక్టర్లు నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. ఏఐటీయూసి జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 13 జిల్లా

కార్యాలయాలకు అదనంగా 13 కార్యాలయాలు రానున్నందున మీటర్ రీడర్స్‌గా పనిచేస్తున్న కార్మికులను కొత్త కార్యాలయాల్లో నియామకం జరపాలన్నారు. ఇంకా మిగిలిన కార్మికులు ఉంటే ప్రభుత్వ కార్యాలయాలలో వేలాదిగా ఉన్న ఖాళీలలో వారిని భర్తీ చేసి న్యాయం చేయాలన్నారు. ధర్నా అనంతరం మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా నాయకత్వం ఎస్పీకి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రత్నరాజు, కార్యదర్శి కుంచాల సిద్దయ్య, ట్రెజరర్ సాజిత్, ఉపాధ్యక్షులు బోప్ప రాజు నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సేన్, మాలాద్రి, మస్తాన్, శీను, పిచ్చయ్య, రవి, శివ, ప్రసాదు సిద్దయ్య పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే మార్కాపురం వైసీపీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. వీరితోపాటు వైసీపీ నాయకులు సింగారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రేపు వెలుగొండ వెంకటేశ్వర స్వామి తిరునాళ్లు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గార్లదిన్నె పంచాయతీ లో గల వెలుగొండ క్షేత్రంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా రేపు అనగా 22వ తేదీ రాత్రి శ్రీ లక్ష్మి అలివేలు మంగ సమేత వెలుగొండ వెంకటేశ్వర స్వామి తిరునాళ్ల అత్యంత వైభవంగా జరగనుంది. రాష్ట్ర నలుమూలల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చేటి భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కుందూరు కాశిరెడ్డి తెలిపారు శనివారం రాత్రి తిరునాళ్ల సందర్భంగా టిడిపి, వైసిపి పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేస్తున్నారు ప్రజలపై పాట కచేరీలు సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీకృష్ణదేవరాయకాపు అన్నదాన సత్రంలో పాట కచేరి నిర్వహించ నున్నారు. తిరుణాలకొచ్చే భక్తుల కోసం మార్కాపురం, పొదిలి కనిగిరి ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నారు. గార్లదిన్నె గ్రామానికి చెందిన కీర్తిశేషులు జవ్వాజి కాశయ్య జ్ఞాపకార్థంగా ఆయన కుమారుడు మండల టిడిపి నాయకులు జవాజి భాషపతి నాయుడు భక్తుల కోసం ట్యాంకర్ల ద్వారా ఉచిత మంచినీటి సరఫరాను చేయనున్నారు. తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పొదిలి సీఐ వెంకటేశ్వర్ల పర్యవేక్షణలో కొనకనమిట్ల ఎస్సై టి.రాజ్ కుమార్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

'రైల్వే రేక్' రాకతో మరింత అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

నుండి సరుకుల రవాణా కొరకు రైల్వే రేకె వచ్చేదని ఇక నుండి బాపట్ల జిల్లాలోనే గూడ్స్ రైలు ద్వారా ధాన్యం,ఇతర సరుకులు ఎగుమతులు, దిగుమతులు అవుతాయన్నారు. బాపట్ల జిల్లాకు కొత్త రైల్వే రెక్ రావడం వల్ల రవాణా ఖర్చులు ప్రజలకు తగ్గుతాయని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని ఇక్కడ ప్రజలందరూ కూడా 80 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారని, ప్రజలకు ఇది ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో వ్యవసాయ ఆధారిత పంటలు ఎక్కువగా ఉన్నాయని, ఇక్కడ నుండి ఎగుమతులు దిగుమతులు చేసుకోవడానికి రైల్వే రేక్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. గూడ్స్ రేక్‌ల ద్వారా ఇతర ప్రాంతాల నుండి నిత్యావసర వస్తువులు, ఎరువులు ఎగుమతులు, దిగుమతులు చేసుకోవచ్చని చెప్పారు. గూడ్స్ రైళ్లు ఆగటం వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. బాపట్ల జిల్లాకు పర్యాటకులు ఎక్కువ శాతం వచ్చే విధంగా వందే భారత్ ట్రెన్లు నిలుపుదల చేయాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా రైల్వే స్టేషన్‌కు వచ్చిన ట్రెన్‌ను జెండా ఊపి జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్,బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా,మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,బాపట్ల రైల్వే స్టేషన్ మాస్టర్ మీనా, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,శివరాం ప్రసాద్ పాల్గొన్నారు.

ఇద్దరు చిన్నారులు చెరువులో పడి మృతి

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక మాలపల్లెలోని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు చెరువులో పడి మృతి చెందిన సంఘటన గురువారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం పడమర మాలపల్లికు చెందిన బత్తుల నరసింహారావు భార్య కల్పన వారి దంపతులకు కలిగిన ఇద్దరు ముక్కుపచ్చలారని చిన్నారులు. బత్తుల అభి (9) నాలుగో తరగతి చదువుతున్నాడు. బత్తుల పాల్ (7) రెండవ తరగతి చదువుతున్నారు. పాఠశాల అనంతరము అన్నదమ్ములు మరియు ఇంకొక పిల్లవాడుతో కలిసి వారి ఇంటి వద్ద నుండి బహిర్భూమికి చిన్న చెరువు వద్దకు పోయారని ప్రమాదవశాత్తూ అన్నదమ్ములు ఇద్దరు చెరువులో పడిపోగా వారితో పాటు వెళ్లిన మరో పిల్లవాడు పరుగున వచ్చి ఇంటివద్ద ఉన్న వారి తల్లిదండ్రులకు తెలియపరచగా హుటాహుటిన చిన్న చెరువు వద్దకు వెళ్లగా అప్పటికే చిన్నారులు మృతి చెందారు. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తీరు చూపరులను సైతం కంటతడిపెట్టిస్తుంది.

ముస్లింలకు అండగా ఉంటా...

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

విశాలాంధ్ర- ఒంగోలు : నియోజకవర్గంలో ముస్లింల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు హామీ ఇచ్చారు. ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో గురువారం రాత్రి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు రంజాన్ ఉపవాసంలో ఉన్న ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పడటంలో ముస్లింలు కీలక పాత్ర పోషించారు అన్నారు. వారి సమస్యలు పరిష్కరించి ఎందుకు తమ ఇంటి గేటు ఎల్లవేళలా తీసి ఉంటాయన్నారు. తన వద్దకు వచ్చేందుకు ఎటువంటి సిఫార్సులు అవసరం లేదన్నారు. ఒంగోలు నగరాన్ని కేవలం ఆరు నెలల వ్యవధిలో రూపురేఖలు మారుస్తానన్నారు. ఈపాటికి అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు ఇల్లు లేని ప్రతి పేదవానికి ఒంగోలులో రెండు సెంట్లు భూమి ఇస్తామన్నారు. ఈపాటికి ఇల్లు లేని పేదలను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ముస్లింలకు తీరని ద్రోహం జరిగిందన్నారు. 2014 -19 కాలంలో ముస్లింలకు రంజాన్ తోఫా అందించింది తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు. ఈ ఏడాది కూడా ముస్లింలకు రంజాన్ తుఫాన్ అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కసరత్తు చేస్తున్నారన్నారు. ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దామచర్లను ఆశీర్వదించారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్,తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి కపిల్ భాష, పఠాన్ అనీఫ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డయాబెటీస్ ఉంటే గాయాలపై అప్రమత్తం

- అశ్రద్ధ చేస్తే ప్రాణానికే ముప్పు
- ఉషా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు ఎండేటి సునీల్ కిషోర్

విశాలాంధ్ర-ఒంగోలు : మన భారతదేశంలో సుమారుగా 11-12 కోట్ల మంది మధుమేహం బాధితులు ఉన్నారు. షుగర్ ఉన్నవాళ్లలో 15 శాతం మందికి కాలికి గాయం అయ్యే అవకాశం ఉంది. షుగర్ వల్ల కాలు తీసిన వారికి 85శాతం వరకు ఆ చిన్న గాయమే కారణం. వీటిని అశ్రద్ధ చేయటం వల్ల ప్రాణానికి ముప్పు వాటిల్లే అవకాశం వుంది. దీనిని నివారించేందుకు ప్రతి ఒక్కరికీ డయాబెటీస్ ఫుట్ పట్ల అవగాహన ఉండాలి. ఆ వివరాలను ఒంగోలులోని అంజయ్యరోడ్డులో గల ఉషా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ప్లాస్టిక్ సర్జరీ స్పెషలిస్ట్ డాక్టర్ ఎండేటి సునీల్ కిషోర్ 'విశాలాంధ్ర' ప్రతినిధితో మాట్లాడారు. అవి డాక్టర్ మాటల్లో.. షుగర్ వ్యాధి గ్రస్తులు కాలికి గాయలు కాకుండా అన్నికాల జాగ్రత్తలు తీసుకోవాలి. లేనిపక్షంలో చాలా ఇబ్బందులకు గురికావాల్సివస్తుంది. ముఖ్యముగా షుగర్ వ్యాధిగ్రస్తులు కాలికి గాయం అవ్వటానికి మూడు కారణాలు చెప్పవచ్చును. మొదటిది కాలికి స్పర్శ (న్యూరోపతి) తగ్గటం. రెండవది కాలికి రక్త సరఫరా తగ్గిపోవడం (వాస్కులోపతి) మూడవది పాదం మరియు కాలిలో ఎముకులు, జాయింట్లు బిగుసుకొని పోవటం, చర్మం పొడిబారినట్లు తయారవ్వటం.షుగర్ వ్యాధి గ్రస్తులకు ప్రధానంగా గాయాలు పాదల యొక్క అడుగు భాగంలో ఎక్కువ వస్తాయని తెలిపారు.

అంతా కల్తీమయం..

(మొదటిపేజీ తరువాయి)

సంఖ్యే ఎక్కువగా కనిపిస్తోంది. చాలా ప్రదేశాల్లో ఆహార నాణ్యత కనిపించడం లేదు. నిల్వ ఉన్న పదార్థాలనే ఉడికించి విక్రయిస్తున్నారు. పాత్రలను కూడా పూర్తిస్థాయిలో శుభ్రం చేయకుండా వాటిలోనే ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారు. దీంతో ఆయా ప్రాంతాల్లో అనేక మంది ప్రజలు విలువైన ఆరోగ్యాన్ని కోల్పోతున్నారు. ఇంత జరుగుతున్నా ఆహార నాణ్యతపై సంబంధిత అధికారులు కనీసం నిఘా కూడా పెట్టలేకపోతున్నారు. కల్తీ ఆహారం తినటం వలన దీర్ఘకాలిక వ్యాధులు, కేన్సర్ నుంచి అనేక రకాల రోగాలు వేగంగా పెరుగుతున్నాయన్న అభిప్రాయం కూడా వైద్య వర్గాల్లో వ్యక్తమవుతోంది. రోగాల పెరుగుదలకు కారణం ఆహారపు కల్తీనే అని స్పష్టంగా చెబుతున్నారు. ఆహార కల్తీని అరికట్టి ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు అది తమ పని కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

– ఇటీవల కాలంలో వారంలో సరదాగా కుటుంబ సభ్యులతో కలిసి రెస్టారెంట్లలో భోజనం చేయటం పరిపాటిగా మారింది. ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు ఎక్కువ శాతం రెస్టారెంట్లు, హోటళ్లలోనే టిఫిన్ భోజనం చేస్తుంటారు. రెస్టారెంట్లలో మిగిలి పోయిన మాంసాన్ని ఫ్రిజర్లలో పెట్టి మరుసటి రోజు కలర్స్‌తో అద్ది మసాలాతో గుమగుమలు వచ్చే విధంగా వేడి చేసి తీసుకువస్తుంటారు. కొన్ని ఆహార పదార్థాలు దుర్వాసనలు వస్తున్నాయని చెపుతున్నా మేనేజర్ వచ్చి సర్వర్‌ను ఏదో తిట్టి ఒక నాటకానికి తెర తీస్తున్న సందర్భాలు కొకోల్లుగా ఉన్నారు. వివిధ రకాల నూనెలు, రంగులు వాడుతూ ఆహారాలను కల్తీ చేస్తున్నారు. వాడిన నూనెను పదే పదే వాడుతూ విషతుల్యం చేస్తున్నారు. చెడిపోయిన ఆహార పదార్థాలు రంగులతో నింపి కొత్త రుచుల మాటున ప్రజలు డబ్బులు పోసి రోగాలను కొనుక్కుంటున్నారు. ప్రస్తుతం జిల్లాల్లో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్యలో 15 శాతం మందికి పైగా కేసులు కల్తీ ఆహారం వల్ల వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి తదితర సమస్యలతో వెళ్లేవారే కనిపిస్తున్నారు. హోటళ్ల నుంచి స్ట్రీట్ ఫుడ్ వరకూ ప్రతిచోటా ఫుడ్ కలర్స్, టేస్ట్ కోసం కలుపుతున్న అనేక పదార్థాలు రోగాలకు కారణమవుతున్నట్లు తెలుస్తోంది. వంటనూనె, బొంబాయి రవ్వ, చపాతి పిండి, టీ పొడి, పంచదార, పాలు ఇలా ఏదీ కల్తీకి అనర్హం కాదన్నట్లు పరిస్థితి తయారైంది. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో వందల సంఖ్యలో రెస్టారెంట్లు, హోటళ్లు ఉన్నాయి. రోడ్డు మార్జిన్లలో పెట్టే ఫుడ్‌స్టాల్స్ సంఖ్య అంచనా కూడా వేయలేం. ప్రధాన పట్టణాల్లో ప్రతి 100 మీటర్లలో ఒక ఆహార పదార్థాల విక్రయ కేంద్రం కనిపిస్తుంది. వీటిల్లో తయారు చేస్తున్న ఆహార పదార్థాలు పదార్థాలు నాణ్యతగా ఉన్నాయా లేదా.. హోటళ్లలో ఆహార భద్రతా చట్టం నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారా లేదా అని తనిఖీలు చేసే వారు కూడా కరవవుతున్నారు. ఇప్పటికైనా జిల్లాల్లో అందుబాటులో ఉన్న ఫుడ్ ఇన్స్పెక్టర్లు కనీసం వారానికి ఒక రోజైనా ఆయా ప్రాంతాల్లోని హోటల్స్, స్ట్రీట్ ఫుడ్ స్టాల్స్‌లో ఆకస్మిక తనిఖీలునిర్వహించి కల్తీ ఆహార పదార్థాలను అరికట్టడంతో పాటు ప్రజా ఆరోగ్యానికి భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్స్ ప్రారంభం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రమైన పుల్లలచెరువు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నందు స్కౌట్స్ గైడ్స్ యూనిట్స్‌ను గురువారం ప్రారంభించారు. పిఎం శ్రీ స్కూలు నందు ప్రారంభించబడిన ఈ యూనిటీ క్రమశిక్షణ, సామాజిక సేవలను పెంపొందించు కోవాలని పాఠశాల హెచ్ఎం వై శ్రీనివాసరెడ్డి ఫ్లోట్స్ విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి .ఎం శ్రీ తో స్కూలు నోడల్ ఆఫీసర్ మరియు ఏం ఇ ఓ -2 ఇందిరాప్రసాద్ విచ్చేశారు. విద్యార్థులలో నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించే స్కౌట్స్ అండ్ గైడ్స్ యూని ఏర్పాటు అభినంద నీయమని కొనియాడారు. ఈ కార్య క్రమం నందు విద్యార్థులకు ప్రవేశ్ శిక్షగా కార్యక్రమం ముగిసిన స్కౌట్స్ ఇ గైడ్స్ విద్యార్థులకు దీక్షా ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. కార్యక్రమానికి విచ్చేసిన పాఠశాల విద్యా కమిటీ చైర్మెన్ కె కిష్టయ్య స్కౌట్ మరియు గైడ్స్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమానికి ఆల్టో శివ నాగిరెడ్డి, ఆల్టో వెంకటరెడ్డి పర్యవేక్షకులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ వెంకట కోటయ్య, గైడ్ కెప్టెన్ కె..వియల్ ఎం.లత సీనియర్ స్కౌట్ మాస్టర్ వె.వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పని భారం తగ్గించాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు పని భారం తగ్గించాలని కోరుతూ గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డి.ఈశ్వరమ్మకు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్యదర్శులకు పని భారం పెరగడంతో మానసిక ఒత్తిడి గురవుతున్నామని మా పని భారం తగ్గించే విధంగా మా విన్నపాన్ని సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

దొనకొండ-ఒంగోలుకు ఆరు బస్సు సర్వీసులు

విశాలాంధ్ర-దొనకొండ: దొనకొండ నుండి దర్శి, గంగవరం, చీమకుర్తి మీదుగా ఒంగోలు వెళ్ళు 6 సర్వీసు బస్సులను ఆర్‌టీసీ ఉన్నతాధికారులు ఏర్పాటు చేసినట్లు పొదిలి డిపో మేనేజర్ వి.శంకరరావు తెలిపారు. దొనకొండ నుండి ఒంగోలుకు ఉదయం 5:30, ఉదయం 7:45, ఉదయం 9:30, ఉదయం 10:15, మధ్యాహ్నం 1:45, మధ్యాహ్నం 3:45 నిమిషాలకు బయలుదేరుతాయి. ఒంగోలు నుండి అదే మార్గంలో దొనకొండకు ఉదయం 9:30, మధ్యాహ్నం 1:00, మధ్యాహ్నం 1:45, మధ్యాహ్నం 3:45, సాయంత్రం 5:45, నైట్ హాల్ట్ బస్సు సాయంత్రం 6:45 నిమిషాలకు బయలుదేరుతాయి. గతంలో రద్దయిన పొదిలి - యర్రగొండపాలెం బస్సు పున: ప్రారంభించబడింది. పొదిలిలో ఉదయం 5:45 బయల్దేరి దొనకొండకు 6:40కి వచ్చి యర్రగొండపాలెం 8:45కు చేరుతుంది. యర్రగొండ పాలెంలో ఉదయం 9:00 బయల్దేరి దొనకొండకు 10:45కు వచ్చి 12 గంటలకు పొదిలి చేరుతుంది. పొదిలిలో మధ్యాహ్నం 12:30కు బయల్దేరి దొనకొండకు 1:15కు వచ్చి మధ్యాహ్నం 3:30కు యర్రగొండపాలెం చేరుతుంది. 3:45కు బయల్దేరి సాయంత్రం 5:30కు దొనకొండ చేరుకుని 6:45కు పొదిలి చేరుతుంది. ఆర్‌టీసీ బస్సు ప్రయాణం సురక్షితమని, ఈ సర్వీసులను మండల ప్రజల సద్వినియోగం చేసుకుంటే రానున్న రోజుల్లో మరిన్ని సర్వీసులను నడుపుతామని, సమస్యలకు 7382825700, 9959225700 నంబర్లలో సంప్రదించాలని పొదిలి డీఎం తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం హర్షణీయం

విశాలాంధ్ర - బేస్తవారిపేట : ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంపై బేస్తవారిపేట మండల మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు టి ఏ ప్రదీప్ కుమార్ గురువారం ఒకర ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వర్గీకరణ వలన ఎస్సీ కేటగిరీలోని వెనుకబడిన కులాలకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.

వెంకట కొండయ్య మృతి బాధాకరం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీపీఐ మండల సమితిసభ్యులు, జిల్లా సమితి సభ్యులు మొరుబోయిన వెంకట కొండయ్య మరణించడం సీపీఐ తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, పి.ప్రభాకర్ అన్నారు. నల్లమడుగులలో ఆయన మరణించిన వార్త తెలిసిన వెంటనే ఆయన పార్థివ దేహానికి ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించడంజరిగింది. గత 25 సంవత్సరాల నుంచి సీపీఐ ఉంటూ పార్టీ నిర్ణయాలకు అనుకూలంగా నడుస్తూ పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే వాడని ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. రైతు సంఘ ఉద్యమాలలో, వ్యవసాయ కార్మిక ఉద్యమాలలో అనేక పోరాటాలలో పాల్గొని ముందుండి నడిపించిన వ్యక్తి వెంకట కొండయ్య అని అన్నారు. మండలంలో ఏ సమస్య వచ్చినా ముందుండి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేసే వారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో

సిఎస్పురం మండల కార్యదర్శి ఎస్వై పెద్ద మస్తాన్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారావు, సూరిబాబు, నాయకులు రాగి గురవయ్య, ఎర్రబల్లి మౌలాలి పాల్గొన్నారు.

'కస్తూరిబా'లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో 6, 11వ తరగతుల్లో ప్రవేశాలకు ఈ నెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రత్యేకాధికారి జి.మమత ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 40 మంది, 11వ తరగతిలో 40 మంది మరియు 8, 12వ తరగతుల్లో మిగిలిన సీట్ల కొరకు బాలికలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బడి బయట పిల్లలు, అనాథలు, పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బాలికలు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, నిబంధనల ప్రకారం అర్హులైన విద్యార్థులకు ఎంపికైనట్లు మొబైల్ ఫోన్ ద్వారా సమాచారం అందుతుందన్నారు. పూర్తి వివరాలకు 8500329032 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

నువ్వుల దిగుబడి పెంచాలి

విశాలాంధ్ర - తాళ్లూరు: నువ్వుల్లో ఆరుతడి పంటగా నువ్వులు సాగు చేసి దిగుబడులు పెంచాలని వ్యవసాయాధికారి ప్రసాద రావు అన్నారు. తాళ్లూరులో గురువారం పొలం బడి నిర్వహించారు. వేసవిలో సాగు చేసిన నువ్వులు చీడ పీడలకు బెడత తక్కువగా ఉంటుందని అన్నారు. నువ్వులలో మొక్కలు మొలిచిన 15 రోజుల తర్వాత అదనపు మొక్కలను తీసి వెయ్యాలని, 25 రోజుల తర్వాత గొర్రుతో అంతర కృషి

చెయ్యాలని కోరారు. ఎండలు ముదురు తున్నందున నీటి తడులు అందించాలని చెప్పారు. విత్తిన 35 - 40 రోజులకు, 65-70 రోజులకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని తద్వార దిగుబడులు పెరుగుతాయని అన్నారు. వీఏఏ వెంకటరావు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుకు ఆహ్వానం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : శుక్రవారం సాయంత్రం 5 గంటలకు మాచర్ల రోడ్డులో గల ముస్లిం షాదీఖానా నందు యర్రగొండపాలెం వైయస్సార్సీపి ముస్లిం మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో రంజాన్ నెల సందర్భంగా ఇఫ్తార్ విందు ఎర్రగొండపాలెంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని దోర్నాల వైసిపి మండల కన్వీనర్ గంట వెంకటరమరెడ్డి తెలిపారు. ఈ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారని



కావున దోర్నాల మండల ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వివిధ కమిటీలలో పదవులు ఉన్నవారు, వైయస్సార్సీపీ ముస్లిం మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఘంటా వెంకట రమణారెడ్డిమండల వైయస్సార్సీపి కన్వీనర్ తెలిపారు.

స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో కాపులకు అవకాశం కల్పించాలి

మంత్రి నారాయణకు వినతి

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావడానికి తీవ్రంగా కృషి చేసిన కాపు, బలిజ, తెలగలకు నామినేటెడ్, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా నిష్పత్తి ప్రాతిపదికన 15 శాతం పదవులు ఇవ్వాలని రాష్ట్ర కాపు, బలిజ, తెలగ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సభ్యులు శాసనాల వీరబ్రహ్మం, చెన్ను శివప్రసాద్ (అడ్వకేట్), కెవి.రమణ, కె.రాఘవయ్యలు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణను గురువారం విజయవాడలో మంత్రి నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. టిడిపి ఆవిర్భావం నుండి రాయలసీమలో బలిజ, కోస్తా ఆంధ్రలో కాపు, మరికొన్ని ప్రాంతాల్లో తెలగ పేరుతో ఆ పార్టీకి పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటిస్తూ, అధికారంలోకి వచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరిగిందని వారన్నారు. ప్రభుత్వ నామినేటెడ్, అలాగే భవిష్యత్తులో జరగబోవు పంచాయితీ, ఎంపిటీసీ, జడ్పీటిసి ఎన్నికల్లో 15

శాతం, ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యులుగా ఈ వర్గాలకు అవకాశం కల్పించాలని కోరారు. అలాగే గతంలో ఇచ్చిన విధంగా గాజుల బలిజ, పిరిక బలిజ, ఈడిగ, శెట్టి బలిజ లకు బిసి ధృవీకరణ పత్రాలు తిరిగి మంజూరు చేయాలని కోరారు. కాపు కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి విద్యా,వ్యాపార అభివృద్ధికి సహకరించాలని మంత్రిని కోరారు. నిర్మాణంలో ఉన్న కాపు భవనాలను పూర్తి చేయాలని టిడిపి రాష్ట్ర టిడిపి పరిశీలకులు ,ఏపి కాపు, బలిజ, తెలగ మహాసభ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు శాసనాల వీరబ్రహ్మం, అడ్వకేట్ చెన్ను శివ ప్రసాద్, కె. రాఘవయ్య, (నెల్లూరు),కెవి రమణ (కుప్పం) తదితరులు మంత్రి నారాయణ ను కలిసిన వారిలో ఉన్నారు.

డార్క్ డీల్స్ చిత్రం ట్రైలర్ విడుదల

విశాలాంధ్ర-వెలిగండ్ల : సమీరా ఫిలిమ్స్ బ్యానర్‌పై నిర్మించిన ఓటిటి చిత్రం డార్క్ డీల్స్ చిత్ర ట్రైలర్‌ని కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ అమరావతిలోని తన ఛాంబర్ నందు గురువారం విడుదల చేశారు. అనంతరం ట్రైలర్ చాలా బాగుందని యువత ఎంతోమంది డ్రగ్స్‌కి అలవాటు పడిపోయి తమ యొక్క జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని యువత ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని

తెలియజేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ క్రమంలో నిర్మాత కసునూరి మౌలాలి మాట్లాడుతూ ఎంతో బిజీగా ఉన్నా సమయం కేటాయించినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తానని యువత ఇలాంటి మత్తుకి బానిస అవ్వకూడదని ఒక చిన్న మెసేజ్‌ని అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ ట్రైలర్‌ని చూసి అభినందించినటువంటి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. యువత ఎంతోమంది ఈ మధ్యకాలంలో మాదక ద్రవ్యాలకు మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని తమ యొక్క తల్లిదండ్రుల ఆశలు అడియాశలు చేస్తున్నారని మా యొక్క చిత్రం ద్వారా ఎంతో కొంత మార్పు చెందుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో హీరోయిన్ తేజస్విని, ఆశ, ఉమా ఏడుకొండ, సుధాకర్ పాల్గొన్నారు.

కులవృత్తిదారులకు సబ్సిడీ రుణాలు

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

విశాలాంధ్ర - బాపట్ల : కులవృత్తిదారులు ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో బీసీ కుల వృత్తుదారులతో గురువారం ఆధరణ పథకం ఫేస్ -3 రాయితీ రుణాల మంజూరుపై అవగాహన సదస్సును బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధితో ఆర్థిక స్వలాభం కోసం రూ. లక్ష వరకు రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని వివ రించారు. ఈ రుణాలను అర్హులైన వారు రుణం మొత్తంలో 10 శాతం ముందుగా డిడి చెల్లించాల్సి ఉంటుందన్నారు. పది శాతం డిడి చెల్లించిన వారికి మిగిలిన 90 శాతం ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని జత చేసి ఆయా కులవృత్తుదారులకు రుణ సదుపాయాన్ని కల్పిస్తారన్నారు. ప్రభు త్వం సూచించిన పనిముట్ల కాకుండా కులవృత్తులకు అవసరమైన వాటిని అందించేందుకు ఆర్థిక వెసులు బా టును అందజేస్తున్నామని ఈడీ తెలి పారు. బీసీ సంక్షేమం సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు బాపట్ల రవి కుమార్ మాట్లాడుతూ ఇస్తున్న రుణాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో ఆయా కులాల నాయకులైన వెంకటేశ్వర్ల, చేజర్ల సతీష్, శ్రీనివాసరాజు, మారం రవికుమార్, జొన్నాదుల వెంకటేశ్వర్లు ,పిన్నిబోయిన వెంకటేశ్వర్లు అభిప్రా యాలను తెలియపరిచారు.

అగ్నికుల క్షత్రియుల కార్పొరేషన్ డైరెక్టర్లు ముమ్మిడి రామకృష్ణ, వి. వెంకటేశ్వ ర్లు, మాట్లాడుతూ బీసీల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లో రూ.47 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.

ప్రభుత్వ హామీల కమిటీ మెంబర్‌గా 'దామచర్ల'

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రభుత్వ హామీల కమిటీ మెంబర్‌గా ఒంగోలు ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు ఎంపికయ్యారు. ఈమేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దామచర్లకు ఉత్తర్వులు అందజేశారు.

గ్రంథాలయంలో రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండల కేంద్రమైన సంతనూతలపాడు గ్రంథాలయంను గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి ఆకస్మిక సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ సభ్యత్వ టార్గెట్ పూర్తి గ్రంథాలయ సెస్ ప్రతివారం బకాయిలు సంబంధిత అధికారులను కలిసి బకాయి వసూలు చేయుటకు ప్రయత్నం చేయాలని అన్నారు. అలాగే ప్రతి నెల గ్రంథాలయ సెస్సు రిపోర్టు తీసుకొని ప్రతి సంవత్సరానికి గ్రంథాలయ సెస్సును డిసిబి స్టేట్మెంట్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం పంపించాలని అని అన్నారు. ఈమె వెంట గ్రంథ పాలకుడు కె సత్యనారాయణ పాల్గొన్నారు.

అఖిల భారత రైతు - కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 'చిట్టిపాటి'

విశాలాంధ్ర-ఒంగోలు : అఖిల భారత రైతు-కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిట్టిపాటి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర వ్యాప్త విలీన సభ గురువారం గుంటూరు నగరంలో జరిగింది. ఈ విలీన సభకి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులు, రైతు కూలీలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సభ అనంతరం 33 మందితో నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నికైంది. ప్రకాశం జిల్లా నుంచి చిట్టిపాటి వెంకటేశ్వర్లు తిరిగి రెండవసారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పొగాకు,మిర్చి సెనగ, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయాలన్నారు. అసైన్మెంట్ యాక్ట్ ను సవరణ చేసి, అర్హులైన దళిత,గిరిజనులకు పట్టాలు ఇవ్వాలన్నారు.. పై సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని ఆయన తెలియజేశారు.

నాటుసారా బట్టీలపై దాడులు

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో అక్రమంగా తయారు చేస్తున్న నాటుసారా బట్టీలపై గురువారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించినట్లు గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎంజె రావు తెలిపారు. ఈ దాడుల్లో నాటు సారాయి బట్టీని 100 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి ఒక ఒక వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద వున్న 20 లీటర్ల నాటు సారాయిని ఒక పల్సర్ బైక్‌ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్ల డుతూ నాటు సారాయి తయారు చేయడం కలిగి ఉండడం అమ్మడం రవాణా చేయడం ఆంధ్ర ప్రదేశ్ చట్టం ప్రకారం నేరం కనుక అలాంటి నేరాలకి పాల్పడే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకొన బడునని అలాంటి నేరాలకు పాల్పడే వారి సమాచారాన్ని గిద్దలూరు ఎక్సైజ్ ఇనిస్పెక్టర్ ఫోన్ నెంబర్ 9440902507కు సమాచారం అందించాలని కోరారు. ఈ దాడుల్లో పాల్గొన్న గిద్దలూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఎస్.కె యూసఫ్ షరీఫ్ హెడ్ కానిస్టేబుల్ మరియు కానిస్టేబుళ్లు అషదుల్లా సుమంత్ ఎంసీ వెంకటేశ్వర్లు పి వెంకటేశ్వర్లు ,రహమతుల్లా పాల్గొన్నారు.

రిలయన్స్ బయోగ్యాస్‌కు ఏర్పాట్లు

విశాలాంధ్ర - కనిగిరి : నియోజకవర్గంలోని పీసీపల్లి మండలంలో త్వరలో రిలయన్స్ బయోగ్యాస్ ప్రాజెక్ట్ ప్రారంభించుటకు ఎనర్జీ మినిస్టర్ గొట్టిపాటి రవికుమార్‌తో కలసి రిలయన్స్ సంస్థ ప్రతినిధులతో చర్చించిన నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసి పల్లి మండలంలో ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తే స్థానిక రైతులు, ప్రజలు, వ్యవసాయ కార్యకలాపాలతో పాటు ఉద్యోగావకాశాల లబ్ది చేకూరుతుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే అనేక ప్రయోజనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రాజెక్టు ప్రారంభించుటకు అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తి అయ్యాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. త్వరలోనే ఈ ప్రాజెక్టు ప్రారంభం అవుతుందన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు అన్నారు.

హుస్సేన్‌రావుకు ఘన నివాళి

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండల టిడిపి నాయకులు, మాజీ జడ్పిటిసి మోర బోయిన హుస్సేన్‌రావు యాదవ్ గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారవనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు హుసేన్ రావు యాదవ్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఫోను ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు. కదిరి పార్థ సారధి, మాజీ మండల అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు, సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, బోడ వాడ సర్పంచ్ దాసరి చిన్నమాల కొండయ్య, మాజీ ఎంపీటీసీ చప్పిడి రామయ్య, గవదగట్ల హరి, బొద్దు కొండయ్య, ఉప్పలపాటి హరిబాబు, కామిరెడ్డి తిరుపతిరెడ్డి, మహంకాళి వెంగయ్య బ్రదర్స్, మార్నేని ఆదినా రాయణ, బండ్ల నారాయణ, వారి సోదరులు గ్రామ టిడిపి అధ్యక్షులు మోరబోయిన గిద్దయ్య యాదవ్, మోపాడు రిజర్వాయర్ సూపరు వైస్ చైర్మన్ నరసింహ యాదవ్, మోహన్ రావు యాదవ్, చిన్న ఉసేన్ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గంగరాజు యాదవ్, మల్టి రాహుల్ యాదవ్, యర సింగ్ రాయుడు, రెక్కల రమణారెడ్డి, చావా సుబ్బారావు, ఓబుల్ రాజు యాదవ్ ,పలువురు ఉపాధ్యాయులు నివాళు లర్పించిన వారిలో ఉన్నారు.

మోరబోయిన హుసేన్‌రావు యాదవ్ ఆకస్మిక మృతి

విశాలాంధ్ర-పామూరు : మండల టిడిపి నాయకులు మాజీ జెడ్పిటిసి మోపాడు పంచాయతీకి చెందిన మోరబోయిన హుస్సేన్‌రావు యాదవ్ గుండెపోటుతో గురువారం మధ్యాహ్నం ఆకస్మిక మృతి చెందారు. హుస్సేన్ రావు యాదవ్ పట్టణంలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో మృతి చెందారు. మృతదేహాన్ని స్వగ్రామమైన మోపాడు పంచాయతీ బంగ్లా వద్దకు తరలించారు. హుస్సేన్ రావు యాదవ్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఒంగోలు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు ఏలూరు వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహ రావు,మోపడు ప్రాజెక్ట్ సూపర్ చైర్మెన్ చుంచు కొండయ్య, మదల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య,ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు,మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు దోలా శేషాద్రి,టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ గౌస్ భాష తదితరులు హుసేన్ రావు యాదవ్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

ఓటు కార్డుకు ఆధార్ లింక్ చేయాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రతి ఒక్క ఓటరు ఓటు కార్డుకు ఆధార్ కార్డును తప్పనిసరిగా లింక్ చేయాలని తహసీల్దార్ కే.రవికుమార్ అన్నారు. యద్దనపూడి తహసీల్దారు కార్యాలయంలో బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల్లోని ఓటరుకు ఆధార్ నెంబరు లింక్ చేయాలని, పెండింగ్ క్లెయిమ్‌లను విచారణ చేసి రిపోర్టులను తహసీల్దారు కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు డిప్యూటీ తహసీల్దార్ విష్ణు ప్రసాద్,ఏ.సాంబశివరావు,సీనియర్ అసిస్టెంట్ టీ.భాస్కరరావు,వీఆర్వో సత్యనారాయణ, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ కార్డులను చీరాల నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య వాడరేవులో టూరిజం అభివృద్ధి కోసం ప్రణాళికను రూపొందించి గవర్న మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రతిపాదనను పంపారని తెలిపారు. మండలంలోని వాడరేవులో పోర్ట్ ఏర్పాటు కోసం సంబంధిత మంత్రితో చర్చించారన్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మత్స్యకారులకు భరోసా కింద రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. పిక్కి నారాయణరావు,పిన్ని పోయిన రామకృష్ణ,వాడరేవు సచివాలయ ఫిషరీస్ సిబ్బంది, తెలుగుదేశం, జనసేన,భాజపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

- ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి

విశాలాంధ్ర - నిజాంపట్నం : 2024-25 సంవత్సరానికి సంబంధించి బీసీ,ఈబీసీ,కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ,బ్రాహ్మణ,కాపు కార్పొరేషన్లకు సంబంధించిన లబ్ధిదారులకు బీసీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాలకు ఈ నెల 22లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను 21 నుంచి 60 సంవత్సరాల లోపు ఉన్న అర్హులైన వారు తమ కుల ధ్రువీకరణ పత్రం, తెల్లరేషన్ కార్డు,ఆధార్ కార్డుల తో ఆన్లైన్లో https://apobmms.apcfss.in వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర - చీరాల : దేశంలో రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలవౌతుందా సరైన రీతిలో రాజ్యాంగ ఫలాలు ప్రజలకు చేరుతున్నాయా అనే అంశాలపై వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నామని గేరాడ్స్ ఫౌండేషన్ చైర్మన్ అల్లడి కనకరత్నం ఒక ప్రకటనలో అన్నారు. గురువారం చీరాల జర్నలిస్టు కాలని లోని గేరాడ్స్ ఫౌండేషన్ ఆఫీసు నుంచి చైర్మన్ అల్లడి కనకరత్నం ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ నాలుగవ తేదీ లోపు వ్యాసాన్ని గేరాడ్స్ ఫౌండేషన్ విలేకర్ల కాలని కొత్తపేట వేటపాలెం మండలం డోర్ నంబర్ 13- 43-20 అడ్రెస్ కి పంపించాలని కోరారు. పోటీలో పాల్గొనే వారు అకౌంట్ నంబర్ 42247444636కు వంద రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు. పేపర్ పై రాసిన వ్యాసాన్ని వచ్చే నెల నాలుగవ తేదీ లోపు పంపించాలన్నారు. ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన వారి నుంచి పీజీ చేసిన వారి వరకు ఎవరైనా వ్యాసం పంపవచ్చని పూర్తి వివరాలకు చరవాణి 9032558574 ను సంప్రదించాలని తెలిపారు.

జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాను అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో తయారు చేయవలసిన ప్రగతి నివేదికలపై కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాను వ్యవసాయ అనుబంధరంగాల్లో,పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చెందే దిశగా ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పర్యాటక రంగానికి అనుకూలమైన వాతావరణం ఉందని సుదీర్ఘమైన 103 కిలోమీటర్ల సముద్ర తీరంఉందని దానికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో మత్స్యసంపదకు,ఆక్వా సంపదకు అన్ని వనరులు ఉన్నాయని పరిశ్రమలు స్థాపించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వరదలు రాకుండా కరకట్ట అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కృష్ణ కృష్ణ పశ్చిమ డెల్టా కాలువల మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా సురక్షిత తాగునీరు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్,ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్.ఇ అనంతరాజు,గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, అటవీశాఖ అధికారి భీమయ్య, మత్స్యశాఖ అధికారి కృష్ణ కిషోర్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి వయోజన విద్య దోహదం

వయోజన విద్యాశాఖ పర్యవేక్షకులు కొణిదల మనోరంజన్

విశాలాంధ్ర - పర్చూరు : విద్యాభివృద్ధికి వయోజన విద్య దోహదపడుతుందని వయోజన విద్యశాఖ పర్యవేక్షకులు కొణిదల మనోరంజన్ తెలిపారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఫుల్లాస్ కార్యక్రమంపై సమావేశం జరిగింది. ఉల్లాస్-నవ భారత సాక్షరతా కార్యక్రమంలో భాగంగా ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్ చదువురాని వయోజనులకు వారి రోజువారీ పనుల్లో ఉపయోగపడేలా చదవడం,రాయడం లెక్కలు చేసుకోవడం నేర్పించడమే ఉల్లాస్-నవ భారత సాక్షరతా ఉద్దేశ్యమని ఈ కార్యక్రమాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యంతో మన రాష్ట్రంలో గత నవంబరు నుండి మన మండలంలో స్వయం సహాయక బృందాలలో మొదటి విడతలో చదువురాని 590 మంది మహిళలను గుర్తించి,వారి బృందాలలోనే చదువుకున్న మహిళలతోనే చదువు చెప్పించడం జరిగింది. ఇలా చదవు నేర్చుకున్న వారికి చదవడం,రాయడం మరియు లెక్కలు చేయడం వంటి అంశాలలో వారు ఏ మాత్రం పురోగతి సాధించారో అంచనా వేయడానికి, ప్రభుత్వం ఫౌండెషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్ పరీక్షను ఈ నెల 23వ తేదీన నిర్వహించాలని నిర్ణయించింది. 3 గంటల పాటు జరిగే ఈ పరీక్షను ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల మధ్య లబ్ధిదారులు వారికి వీలైన సమయంలో పరీక్ష కేంద్రానికి వచ్చి,రాసుకుని వెళ్ళవచ్చు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని అక్షరాస్యులుగా గుర్తిస్తూ జాతీయ సార్వత్రిక విద్యా సంస్థ అధికారిక ధృవీకరణ పత్రాలను అందజేస్తారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం కొండి రామకృష్ణ,వెలుగు సిసిలు,వివిధ గ్రామాల యానిమేటర్లు,వాలంటీర్ టీచర్లు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

విశాలాంధ్ర - నిజాంపట్నం : బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం యువజన జిల్లా,మండల కమిటీ నాయకులు గురువారం నిజాంపట్నంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోతో వారు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్‌కు సంబంధించిన రుణాలు అర్హులైన బీసీలకు అందేలా అలాగే ఆదరణ-3 పథకం కింద అర్హులైన బీసీ కుల వృత్తిదారులకు పనిముట్లు అందే విధంగా చూడాలని ఎంపీడీవోను కోరారు. ఎంపీడీవోను కలిసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా యువజన జిల్లా జాయింట్ సెక్రెటరీ బడుగు శివ రాకేష్,బీసీ సంక్షేమ సంఘం నిజాంపట్నం మండల యువజన అధ్యక్షులు గాలి రాజు,బడుగు నాగరాజు,మోర్ల ముని,మోర్ల నాగరాజు తదితరులు ఉన్నారు.

వెంకటశివకుమార్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : దేశంలోనే అత్యుత్తమ ప్రతిష్టాత్మకమైన విశ్వ విద్యాలయాల్లో ఒకటైన బిట్స్ పిలాని విశ్వవిద్యాలయం హైదరాబాద్ కేంద్రం నుండి బాపట్లకు చెందిన బొడ్డుపల్లి వెంకటశివ కుమార్ పిహెచ్‌డి డాక్టరేట్ డిగ్రీ పట్టాను అందుకున్నారు. బాపట్ల పట్టణం రైల్వే స్టేషన్ రోడ్డులోని బొడ్డుపల్లివారి వీధికి చెందిన పంచాయతీరాజ్ శాఖ విశ్రాంత అధికారి బొడ్డుపల్లి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, సత్యవతిలా పెద్ద కుమారుడు బొడ్డుపల్లి వెంకట శివకుమార్ ఆచార్యులు డాక్టర్ కెవిజి చంద్రశేఖర్ పర్యవేక్షణలో డిజైన్, సింథసిస్ అండ్ బయలాజికల్ ఎవాల్యూషన్ ఆఫ్ నైట్రోజన్ బేస్డ్ హేటిరో సైకిల్స్ యాజ్ యాంటీ ట్యుబర్క్యులర్ ఏజెంట్స్ అనే అంశంపై పరిశోధన విజయవంతంగా పూర్తి చేశారు. బిట్స్ - హైదరాబాద్ డాక్టరల్ అడ్వైజరీ కమిటీ సభ్యులైన డాక్టర్ అనుపమ్ భట్టాచార్య డాక్టర్ మానబ్ చక్రవర్తి వారి సూచనలతో ఎగ్జామినర్స్ డాక్టర్ ఉదయ్ కుమార్ (ఎన్ ఐ టి సూరత్కల్) డాక్టర్ పవన్ కుమార్ (ఐ.ఐ.టి గౌహతి) కి తన థీసిస్‌ను పంపించడం జరిగింది. వారు థీసిస్‌ను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి చెంది ఆమోదించారు.

శ్రీధర్‌బాబుని కలసిన ముస్లిం నాయకులు

విశాలాంధ్ర -చీమకుర్తి : ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి నిమతులైన మన్నం శ్రీధర్ బాబుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చీమకుర్తి వైఎస్ఆర్సిపి ముస్లిం నాయకులు డాక్టర్ షేక్.ఖాదర్ బాషా,షేక్.రహీం, షేక్.జంషీర్, షేక్.మహాభాష, షేక్.యస్.దాని, షేక్ తస్లీమ్, షేక్ హర్షద్, ఇతర ముస్లిం నాయకులు సోదరులు కలిశారు.

ప్లాస్టిక్ తయారీ కేంద్రాలను అరికట్టాలి

విశాలాంధ్ర - రేపల్లె : ప్లాస్టిక్ నిషేధించాలని ప్రభుత్వం గగ్గోలు పెడుతూ అవగాహన సదస్సులు, అధికారులతో ర్యాలీలు, కిరాణా షాపులపై దాడులు, వారిపై జరిమానాలు వేసుకుంటూ పోయే కన్నా అసలు తయారు చేస్తున్న కర్మాగారాలను ధ్వంసం చేసి నిషేధిత ప్లాస్టిక్‌ను తయారు చేస్తున్న యజమానులను అట్టివారిపై కేసులు నమోదుచేసి చేయాలని పట్టణ ప్రజలు వ్యాపారస్తులు కోరుతున్నారు. కర్మాగారాలకు భారీ జరిమానా విధిస్తే ప్లాస్టిక్‌కు చరమగీతం పాడొచ్చు కదా అని వ్యాపారస్తులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. కొనుగోలుదారులు వచ్చి కొనుగోలు చేసిన వస్తువులను తీసుకువెళ్లటానికి ఇప్పటి వరకు ఈ ప్లాస్టిక్ కవర్లకు అలవాటు పడ్డారు. ప్లాస్టిక్ సంచులు లేవని వ్యాపారస్తులు కొనుగోలుదారులకు చెప్పటంతో వస్తువులు కొనకుండానే వస్తామని తిరిగి వెళ్ళి పోతున్నారు. ప్లాస్టిక్ కవర్ల తయారీ కేంద్రాలను, యాజమాన్యాలను బ్యాన్ చేసి ప్రభుత్వం ప్రజల ప్రాణాలను కాపాడాలని వ్యాపారస్తులతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర- దుర్గి: సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో శివప్రసాద్ సంబంధిత సిబ్బందికీ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వేలు నమోదు పై సచివాలయ ఉద్యోగులతో సమావే శం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సర్వేల నమో దులో దుర్గి మండలం వెనుకబడి ఉందని, ప్రతిరోజూ ఫోన్లు, గుగూల్ మీట్ ద్వారా తెలియజేస్తున్నామని, ప్రజలు ఇండ్ల వద్ద ఉన్న సమయంలో వెళ్ళి సర్వే లు పూర్తి చేయాలన్నారు. ప్రతినెల జరిగే పెన్షన్లు డివైజెస్ లేకపోవడంతో పంపిణీ ఆలస్యం జరుగుతుందని, వచ్చే నెల పెన్షన్లు పంపిణీ వేగవంతం చేయాలని సూచించారు. పాత డివైజెస్ లు కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. అనంతరం పంచాయితీల విస్తరణాధికారి సత్యప్రసాద్ మాట్లా డుతూ ఇంటి పన్నులు వసూలు వేగవంతం చేయాలని, వీధుల్లో చెత్త లేకుండా వెంటనే తొలిగించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈకార్యక్ర మంలో సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కేసానపల్లి గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి మంజూరు

విశాలాంధ్ర - దాచేపల్లి : గుంటూరు రైల్వే డివిజన్ లోని నడికుడి జంక్షన్ పరిధిలో మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు (ఆర్వోబీ) మం జూరయ్యాయి. వాటిలో దాచేపల్లి నుంచి కారంపూడి వెళ్ళే రోడ్డు మార్గంలో కేసానపల్లి వద్ద ఉన్న గేటు స్థానంలో (ఎల్ సీ నంబరు 81 వద్ద) ఆర్వోబీ మంజూరైంది. రెడ్డిగూడెం నుంచి సత్తెనపల్లి వెళ్ళే మార్గంలో వెన్నాదేవి, కంకణాలపల్లి మధ్య లో ఎల్ సీ నంబరు 40 వద్ద ఆర్వోబీ, సత్తెన పల్లి నుంచి అమరావతి వెళ్ళే రోడ్డు మార్గంలో పెదకూరపాడు మార్కెట్ యార్డ్ సమీపంలో ఎల్‌సీ నంబరు 27 వద్ద ఆర్వోబీలు మంజూరయ్యాయి. వీటికి సంబంధించిన గెజిట్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు నరసరావు పేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు ప్రకటించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కా రంలో భాగంగా ఈ మూడు ఆర్వోబీలను రైల్వే శాఖ మంజూరు చేసింది.

ముగిసిన క్రీడలు

విశాలాంధ్ర-ఈపూరు : క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధనే ముఖ్యమని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళా శాలకు చెందిన క్రీడాకా రులు గుంటూరు సమీపంలోని చౌడవరం గ్రామం ఆర్‌విఆర్‌అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 18, 19వ తేదీల్లో జరిగిన అంతర్ కళా శాలల సాఫ్ట్‌బాల్ పోటీలలో పాల్గొని ప్రథమ స్థానం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు గురువారం తెలిపారు. సాఫ్ట్ బాల్ పోటీలలో మొత్తం తొమ్మిది జట్లు పాల్గొనగా 9 జట్లలో మంచి ప్రతిభ కనబరిచి తమ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందిస్తాయన్నారు. ప్రథమ స్థానం సాధిం చిన తమ కళాశాల క్రీడాకారులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్ , సిహెచ్ అరవింద్, దాసు, వంశీ, చైతన్య అభినందించారు.

నూతన కౌలు చట్టాన్ని వెంటనే ఆమోదించాలి

విశాలాంధ్ర - దుగ్గిరాల : భూ యజమానులతో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చేలా రూపొందించిన కౌలు చట్టాన్ని వెంటనే ఆమోదించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మనం నాగమల్లేశ్వరరావు అన్నారు. గురువారం దుగ్గిరాల, పెనుమూలి, మోరంపూడి, పెరకలపూడి, పెద్దపాలెం, పెద్ద కొండూరు, గొడవర్రు, సచివాలయాల అధికారులకు వినతి పత్రం గత ప్రభుత్వము యజమానులు సంతకం చేస్తేనే కౌలు కార్డులు ఇవ్వాలని నిబంధనలు తొలగించి రాష్ట్ర ప్రభుత్వమే కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇచ్చేలా తీసుకొచ్చిన నూతన కౌలు రైతు చట్టం మురుసాయి దాను ఈ అసెంబ్లీ సమావేశాల్లోని ఆమోదించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇచ్చిన భూ యజమానుల సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు ప్రభుత్వమే కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంట రుణాలు నష్టపరిహారం కౌలు రైతులకు ఇచ్చేలా కౌలు రైతులు సంతకాలు చేసి గ్రామ సచివాలయాలు అధికారులకు మెమోరాండం ద్వారా ముఖ్యమంత్రికి పంపించమని కోరడమైనది. ఈ కార్యక్రమములో సంఘం మండల అధ్యక్షులు అమ్మిరెడ్డి, దాసరివిజయలక్ష్మి, చంద్రశేఖర్, కుప్పవరం బుల్లయ్య, కొలకలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల పోరాట ఫలితమే ఇళ్ల స్థలాల సాధన

విశాలాంధ్ర - పెదకాకాని : పొన్నూరు నియోజకవర్గ సీపీఐ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు, పల్లెలలో మూడు సెంట్లు స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ(బుజ్జి) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం చేసి, జీఓ విడుదల చేసిందన్నారు. ఆ జీఓ ప్రకారం అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పెదకాకాని సెంటర్‌లో గల సీపీఐ కార్యాలయం వద్ద అర్జీలు రాసే కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ పేదవాడి పక్షాన ఎర్ర జెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. ఆనాడు సీపీఐ ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వర రావు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా భూమిలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు రైతులకు సాగు భూములు పంచి పెట్టిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. నివేశన స్థలాలు అర్జీలు ఇచ్చేందుకు ఉదయం 8 గంటల నుంచి ప్రజలు బారులు తీరారు. వీరందరికీ సీపీఐ నాయకులు ఉచితంగా అర్జీలు రాశారు. ఈ అర్జీలు అన్నింటిని తహశీల్దార్ కార్యాలయంలో 21వ తేదీన అందిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ సీపీఐ కార్యదర్శి డేవిడ్ రాజు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, గుంటూరు నగర కార్యదర్శి రావుల అంజి బాబు, జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు, జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి రెంటాల కుమారి, కేతినేని అగస్టీన్, జంగాల చైతన్య, తన్నీరు ప్రభుదాస్, రామిశెట్టి శ్రీనివాస రావు, మోజేష్, దర్శి లింగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వాహనాలు నిలపకుండా చర్యలు

- విశాలాంధ్ర వార్తకు స్పందించిన ఆర్టీసీ అధికారులు

విశాలాంధ్ర - వినుకొండ : ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ స్థలంగా మారిన వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ అని ప్రచురించిన విశాలాంధ్ర వార్తకు, వినుకొండ ఆర్టీసీ అధికారులు గురువారం స్పందించారు. ఉన్నతాధికారుల ఆక్షింతలతో, స్థానిక అధికా రులు ఉదయం నుండే బస్టాండ్ ఆవరణలో ఎక్కడ ప్రవేటు వాహనాలు నిలపకుండా చర్యలు చేపట్టారు. అప్పటికే బస్టాండ్ లో నిలిపి ఉంచిన నాలుగైదు ద్విచక్ర వాహనాల యజమానులకు పన్ను విధించి, రోడర్ తో వాహనాలను బస్టాండ్ వెలుపలకు తరలించారు. దీంతో బస్టాండ్ లోకి వచ్చి వెళ్లే బస్సులకి ఎటు వంటి అడ్డంకులు లేకుండా వీలు కల్పించారు. అలాగే బస్టాండ్ లోకి ప్రవేటు వాహ నాలు అనుమ తించకుండా రెండు ప్రధాన ద్వారాల వద్ద ఆర్టీసీ సెక్యూరిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్టీసీ అధికారి ఎస్టిఐ. జి. ధనమ్మ విశాలాంధ్రకు వివరించారు.

ఎంఎస్‌సి యోగ థెరపీలో ప్రసన్నకు గోల్డ్ మెడల్

విశాలాంధ్ర - వినుకొండ : విను కొండ సీనియర్ న్యాయ వాది ఎం.వి అప్పా రావు శ్రీలక్ష్మీ దంపతుల కుమార్తె దేవి ప్రసన్న కు ఎం.ఎస్.సి యోగ థెరపీలో గోల్డ్ మెడల్ సాధించినందుకు సెం ట్రల్ యూనివర్సిటీ విద్య పీఠంలో 2023 - 2024 సంవత్సరానికి గురువారం తిరుపతిలో మహతి ఆడిటోరియంలో వైస్ ఛాన్సలర్ గొల్లపల్లి కృష్ణమూర్తి చేతుల మీదగా అందుకున్నారు. పట్టణానికి చెందిన పలువురు ప్రసన్నకు అభినందనలు తెలిపారు.

హుస్సేన్‌రావు మృతి బాధాకరం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : పామూరు మాజీ జెడ్పిటిసి సభ్యులు మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్ అకాలమరణం బాధాకరమని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అన్నారు. గురువారం హుస్సేన్ రావు గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పార్థసారథి మోపాడులో హుస్సేన్ రావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

కంబాలదిన్నెలో కంది పంట దగ్ధం

విశాలాంధ్ర-పామూరు : చేతికి వచ్చిన కంది పంట సుమారు వంద ఎకరాలు అగ్నికి ఆహుతి అయిన సంఘటన మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో గురువారం మధ్యాహ్నం జరిగింది. ఎండ తీవ్రత, ప్రమాదవశాత్తో లేక ఆకతాయిలు చేసిన ఘనకార్యమో తెలియదు కానీ నిప్పు అంటుకోవడం వల్ల సుమారు వంద ఎకరాలలో కంది పంట కాలి బూడిద అయినది. కనిగిరి కందుకూరుల నుండి అగ్నిమాపక యంత్రాలు వచ్చి కాలిపోతున్న కంది పంటను అదుపు చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేశాయి. దాదాపు లక్షల్లో నష్టపోయినట్టు రైతు కుటుంబాలు వాపోతున్నాయి. ప్రభుత్వ అధికారులు స్పందించి కాలిపోయిన పంటను పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, గొళ్ల వీరబాబు, ఎలురి నరసింహారావులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి విజ్ఞాన్ నిరులోత్సవ్-2కే25

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు రూరల్ మండలం పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నేటి నుంచి రెండు రోజుల పాటు జాతీయస్థాయి టెక్ ఒడిస్సీ, కల్చరల్ కాస్కేడ్, క్రియేటివ్ కాన్వస్, వర్డ్ సింఫనీ, బిజినెస్ పరేడ్, చిల్ థ్రిల్, స్పోర్ట్స్ ఫెస్ట్ జరుగుతున్నట్లు కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ముఖ్యఅతిథిగా హాజరై విజ్ఞాన్ నిరులోత్సవ్-2కే25కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక మాట్లాడుతూ మొదటి రోజు జరిగే ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఎస్‌సీహెచ్‌ఈ(ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్) చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, గౌరవ అతిథిగా ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ టెక్నికల్ టీమ్ లీడ్, విజ్ఞాన్ నిరుల పూర్వ విద్యార్థి నరేడ్ల లావణ్య హాజరవుతారని పేర్కొన్నారు. శనివారం జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ్ త్రిపాఠి, గౌరవ అతిథిగా యాంకర్, విజ్ఞాన్ పూర్వ విద్యార్థి ప్రదీప్ మాచిరాజు హాజరవుతారని తెలియజేసారు. ఫెస్ట్‌కు సుమారుగా 200 కళాశాలల నుంచి 15 వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొంటారని వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సాంస్కృతిక, క్రీడాంశాల్లో జాతీయస్థాయిలో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్, ఎంబీఏ విద్యార్థులతో పాటు డిగ్రీ, ఇంటర్ విద్యార్థులు కూడా ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. మొత్తం 45కు పైగా అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలి రెండు స్థానాల్లో నిలిచిన వారికి ఆకర్షణీయ నగదు బహుమతులు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీ సేవల విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - వినుకొండ : విను కొండ నియోజక వర్గం మీసేవలకు పూర్వ వైభవం తీసు కువచ్చిన నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నారా లోకేష్, జీవీ ఆంజనేయులు ధన్యవాదాలు తెలుపుతూ వినుకొండ పట్టణం లోని మీసేవ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం కొత్తపేట నందు గల మీసేవ కార్యాలయం లో నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు వల్లం శెట్టి విశ్వనాథ్ మాట్లాడుతూ. పది సంవత్సరాలుగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉం టూ గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యాని గురైన మీ సేవ లను నేటి ప్రభుత్వం ఇవ గళం యాత్రలో ఐటీ మంత్రి లోకేష్ బాబు ఇచ్చిన హామీకి కట్టుబడి ఇటీవల అసెంబ్లీలో తీర్మానించారు. మేమెంతో చంద్రబాబు నాయుడు ప్రభుత్వా నికి మనసా వాచా కర్మణా రుణపడి ఉంటామని అని ఆయ న అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐదు మండ లాల మీసేవ నిర్వాహకులు శివకృష్ణ, మహేష్, సూరి, మణ కంఠ, వెంకటరెడ్డి, నారాయణ, వల్లం శెట్టి విశ్వనాథ్ ,అంజి, రవి, మేడం మణికంఠ, చంద్రశేఖర్, సత్యనారా యణ, కిషోర్, తిరుపతయ్య, అంజి పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్‌కు బీరువా బహుకరణ

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక ఎస్.ఎస్.పి. కాలనీ లో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కి మానవ సేవ సమితి సభ్యులైన ఎస్. ఎస్. వి ఎంటర్ప్రైజెస్ ఓనర్ మస్తాన్, బీరువా అందించారు. ఈ కార్యక్రమంలో మానవ సేవ సమితి అధ్యక్షులు పి.వి. సురేష్ బాబు, డాక్టర్ పర్వీన్, డాక్టర్ సోమ నాయక్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొ న్నారు. ఈ సందర్భంగా పి.వి.సురేష్ బాబు మాట్లాడుతూ. శివశక్తి లీలాంజన్ ఫౌండేషన్ స్ఫూర్తితో సహాదయులు సహకారంతో ఆసుపత్రికి అవసరమైన వస్తువులను అందిం చామన్నారు. అందులో భాగంగా గురువారం బీరువా బహు కరించిన మస్తాన్‌కి హృదయపూర్వక అభినందనలు తెలియ జేస్తూ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తూన డాక్టర్స్ కి ఆస్పత్రి సిబ్బంది కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఐక్యూ సీజీఓ కోసం దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - గుంటూరు: యువ గేమర్లకు ఇది గోల్డెన్ చాన్స్ అని చెప్పవచ్చు. హై-పర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ 2025 సంవత్సరానికి తన చీఫ్ గేమింగ్ ఆఫీసర్ (సీజీఓ) కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ సందర్భం గా ఐక్యూ సీఈఓ నిపున్ మర్యా మాట్లాడుతూ యువ గేమర్లకు ఇది గొప్ప అవకాశం అన్నారు. ఈ అవకాశం పొందాలంటే గేమింగ్ పై అభిరుచి, 25 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఈ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ బాధ్యతలలో ప్రధానంగా ఐక్యూ కొత్త స్మార్ట్‌ఫోన్ల అభివృద్ధిలో భాగస్వా మ్యం కావడం, బ్రాండ్ ఈస్పోర్ట్ వ్యూహాన్ని నడిపించడం, భారతదేశంలోని టాప్ ఈస్పోర్ట్ గేమర్లతో చురుకుగా వ్యవహరించడం ఉన్నాయన్నారు. ఈ రోల్ ద్వారా సీజీఓ ఐక్యూ తాజా ఉత్పత్తులకు యాక్సెస్ పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే ప్రముఖ గేమింగ్ ఈవెంట్లలో బ్రాండ్‌కు ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. ఐక్యూ తన సీజీఓకి రూ.10 లక్షలు అందిస్తుం దని పేర్కొన్నారు. యువ గేమింగ్ అభిమానులు ఐక్యూ అధికారిక వెబ్‌సైట్ ఐక్యూ.కామ్ ద్వారా మార్చి 30, 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

చంద్ర రాజేశ్వరరావు నగర్‌కు పట్టాలు ఇవ్వాలి

- సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర పరిధిలోని చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) నగర్‌కు పట్టాలు ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. సీఆర్ నగర్ బ్లాక్ కార్యదర్శుల సమా వేశం గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కోట మాల్యాద్రి మాట్లాడుతూ టీడీపీ ఆధ్వర్యంలో ఏర్ప డిన కూటమి ప్రభుత్వ హయాంలో ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు బాధ్యత తీసుకుని సీఆర్ నగర్‌కు పట్టాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని కోరారు. సీపీఐ సాగించిన పోరాటాల ఫలితంగా విద్యుత్, రోడ్లు, కాలువలు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకోగలిగా మని, అలాగే పల్స్ సర్వే నిర్వహించారని, ఓట్లు సాధించు కోగలిగామని తెలిపారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా జిల్లాలోనే ఎక్కడ లేని విధంగా సుమారు మూడు వేల మరుగు దొడ్లు నిర్మించుకోగలిగామని చెప్పారు. కానీ నగరపాలక సంస్థ గత పాలకవర్గం సీఆర్ నగర్ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని అన్నారు. మెయిన్ రోడ్డుకు సంబంధించి గత ఎంపీ గల్లా జయదేవ్ కాలంలోనే శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. మెయిన్‌రోడ్డు నిర్మాణం కార్యరూపం దాల్చ లేదని చెప్పారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వెంటనే మెయిన్ రోడ్డు, సైడ్ రోడ్డు, కాలువలు నిర్మాణం పై దృష్టి పెట్టాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, నగరకమిటీ సభ్యులు దేవానాయక్, హుస్సేన్ బి, మౌలా లి, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై హర్షం

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : ఎస్సీ వర్గీకరణకు సంబంధించి కేబినెట్ తీర్మానాన్ని శాసనసభలో ఆమోదింప చేయటం ఎస్సీ వర్గీకరణ పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు చిత్తశుద్ధికి నిదర్శమని మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ అన్నారు. రాష్ట్ర శాసనసభ తీర్మానాన్ని జాతీయ ఎస్సీ కమిషన్‌కు నివేదించేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసన సభలో ఆమోదం తెలిపినందుకు గురువారం స్థానిక లాడ్జి సెంటర్‌లోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం సీఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలా భిషేకం చేశారు. ఈ సందర్భంగా డొక్కా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెట్టి వర్గీకరణను చట్టం చేసే ప్రక్రియను వేగవంతం చేస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎంజెఎస్ఎస్ బాయకులు చావలి బాలస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం ద్వారా ఎస్సీ ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జన సేవా సమితి నాయకులు అత్తోట జోసఫ్ కుమార్, కాకుమాను పున్నారావు, టొబాకో అప్పారావు, పరంగి సత్యరాజు, కట్టెపోగు ఉదయభాస్కర్, కొలకలూరి కోటేశ్వరరావు, పాటిబండ్ల బాలయ్య, బీజేపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దర్శనపు శ్రీని వాస్, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు పాలకాయల వెంకట్, నాగేశ్వరరావు, యూత్ కమిటీ సభ్యులు విజయ్, డొక్కా సురేష్, వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో స్టంట్ల సాయంతో చికిత్స

+ సంక్లిష్టమైన కరోనరీ ఇంటర్వెన్షనల్ విధానంలో రక్తనాళాల్లో అడ్డంకులు తొలగింపు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో మూడు సం క్లిష్టమైన కరోనరీ ఇంటర్వెన్షనల్ ప్రొసీ జర్లు విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ అజ్వర్ జమాన్ తెలిపారు. రక్తనాళాల్లో అడ్డం కులు, తీవ్రమైన కాల్షియఫైడ్ (కాల్షియం పెరగటం)పెరిగిన కేసులు..కష్టతరమైన అబ్నార్మల్ కేసులను..అలాగే బిఫర్మేషన్ రుగ్మతతో కూడిన కేసులను గుంటూరులో ఉన్న కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో ఉన్న ఆధునిక పరికరాల సహా యంతో ఈ మూడు కేసులకు సంబంధించి స్టంట్లతో విజయవంతం చేసినట్లు ఆయన పేర్కొ న్నారు. యూకే నుండి వచ్చిన కార్డియాలజిస్ట్ ఈ ఇంటర్వెన్షన్ల చికిత్సలో మార్గదర్శకత్వం అందించినట్లు డాక్టర్ అజ్వర్ జమాన్ వెల్లడించారు. ఇంట్రా కరోనరీ అల్ట్రాసౌండ్ (ఐవీ యూఎస్), కొత్త కట్టింగ్ బెలూన్లు, మైక్రో-క్యాథెటర్స్, డ్రగ్-ఎల్యూషన్ బెలూన్ల సహాయంతో ఈ ఆధునిక పరికరాలు ఉపయోగించి శస్త్ర చికిత్స అవసరం లేకుండా సమర్థవంతమైన ఫలితాలు వచ్చినట్లు తెలిపారు. గుండె వైద్య నిపుణులు డాక్టర్ పి.నాగశ్రీ హరిత, కిమ్స్ శిఖరలో కార్డియాక్ సైన్సెస్ డైరెక్టర్ ఆధ్వర్యంలో డాక్టర్ శివప్రసాద్, కాథ్‌ల్యాబ్ డైరెక్టర్లు విజయవంతంగా చికిత్సలను పూర్తి చేశారన్నారు. డాక్టర్ హరిత మాట్లాడుతూ గత రోజుల్లో ఇలాంటి సమస్యలకు శస్త్ర చికిత్స కోసం పంపించాల్సిన అవసరం ఉండేదని. కానీ కొత్త సాంకేతికతలు, పద్ధతుల ఉనికితో అత్యంత తక్కువ ఆపరేషన్ అవసరం కలిగిన చికిత్సలు చేస్తున్నట్లు వెల్లడించారు.

'మెంటల్ హెల్త్ అండ్ కెరియర్ గైడెన్స్'పై అవగాహన

విశాలాంధ్ర - రొంపిచర్ల: సమాజంలో రాణించాలంటే మానసిక ధృడత్వం కలిగియుండాలని సైకాలజిస్ట్ అండ్ కౌన్సిలర్ రావలి శాంతి వర్ధన్ అన్నారు. మండలంలో సంతగుడిపాడు గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం విద్యార్థినీలకు "మెంటల్ హెల్త్ అండ్ కెరియర్ గైడెన్స్" పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాంతి వర్ధన్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యల పట్ల విద్యార్థినీలు పూర్తి అవగాహన కలిగి ఉంటేనే విద్యలో అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పై శ్రద్ధ వహించాలని అన్నారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. బాలికలు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.బాలశౌరీలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీ తీర్మానంపై హర్షం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి, ఆ మాట నిలబెట్టుకుంటున్న కూటమి ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అడపా మోహన్‌మాదిగ హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి మాదిగ జాతి అభ్యున్నతి కోసం ఎన్నో ఉద్యమాలు జరిగాయని, ఎంతో త్యాగాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. శాసనసభ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నారని వెల్లడించారు. సీఎం ఈ దిశలో గతం నుంచి ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉంటానని ఇచ్చిన మాటకు నేడు న్యాయం చేశారని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేయటానికి కారకులైన వారందరికీ ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలో కీలక భూమిక వహించిన వ్యక్తి చంద్రబాబునాయుడేనని తెలిపారు.

ఊయల తాడు బిగిసి బాలుడి మృతి

విశాలాంధ్ర - రెంటచింతల : ఊయల తాడు బిగిసి బాలుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన రెంటచింతలలో గురువారం ఉదయం 11 గంటలకు చోటుచేసుకుంది. స్థానిక అంజనేయస్వామి మాన్యంలో నివాసం ఉంటున్న సలిబిండ్ల రాజారెడ్డి కుమారుడు అద్విక్ రెడ్డి (10) ఫాతిమా స్కూల్‌లో ఐదో తరగతి చదువుకుంటున్నాడు. తల్లి నిర్మల రాణి వెంట స్కూల్‌కి నిత్యం వెళు తుండే బాలుడు గురువారం స్కూల్‌కి వెళ్లకపోవడంతో ఇంటి పైకప్పు ఉన్న ఊయల్లో గిరగిరా ఊగుతుండగా, ఊయలతాడు బిగిసి ఊపిరాడక్క మృతి చెందాడు. చిన్నారి మృతితో ఇంట విషాదం నెలకొంది. దంపతులకు అబ్బాయి అద్విక్ తో పాటు అశ్విక కూతురు ఉన్నారు.

విశ్వశ్రీకి అభినందనలు

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడి)గా గురువారం బాధ్యతలు స్వీకరిం చిన ఐఏఎస్ అధికారి విశ్వశ్రీకి విశ్రాంత ఏపీఎస్, సత్య ఇన్వెస్టిగేషన్ అండ్ సెక్యూ రిటీ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్, పెదనంది పాడు విద్యా సంస్థల చైర్మన్ కాళహస్తి సత్యనారాయణ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పొగాకు బోర్డు కార్యాలయంలో విశ్వశ్రీని కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం కాళహస్తి సత్యనారాయణ మాట్లాడుతూ పొగాకు రైతులకు మేలు చేయాలని, అదేవిధంగా ఎగుమతులను ప్రోత్సహించాలని కోరారు.

అంగన్వాడీ యూనియన్ నూతనవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - తెనాలి : ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్ప ర్స్ యూనియన్ తెనాలి ప్రాజెక్ట్ నూతన కార్యవర్గం ఎన్నిక గురు వారం జరిగింది. ప్రెసిడెంట్ విజ యలక్ష్మి, కార్యదర్శి ఎలిజబెత్, వైస్ ప్రెసిడెంట్ రంగపుష్ప, ఆదిలక్ష్మి, కార్యదర్శులు పావని, నిర్మలా జ్యోతి, సునీత, కోశాధికారి రజియాబేగం, సభ్యులు వెంకటలక్ష్మి, రాధిక, భాగ్యలక్ష్మి, జరీనా, లావణ్య, రాజకుమారి, విజయలక్ష్మి, హసీనబేగం, కళాధరిలను ఎన్ను కున్నట్లు జిల్లా కార్యదర్శి కె.బి. ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమరశీల పోరాటాలకు సిఐటియూ పెట్టింది పేరని, ఎందరో నాయకులు పోరాటాలు, త్యాగాలు చేసి కార్మికులకు, హక్కులు సాధించారని అన్నారు. లారీలు, జైళ్ళు వారి పోరాటాలను ఆపలేకపోయాయని చెప్పారు. ఈ సమావేశంలో అంగ న్వాడీ జిల్లా ప్రెసిడెంట్ ఎవిఎన్ కుమారి, సిఐటియూ తెనాలి డివిజన్ కార్య దర్శి షేక్ హుస్సేన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శుక్రవారం 21 । మార్చి । 2025

పూడికతీత పనులు వేగవంతం చేయాలి

మునిసిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల్లో గురువారం మున్సిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. స్థానిక కర్లపాలెం రోడ్డు అటవీశాఖ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను తనిఖీ చేసిన ఆయన కార్మికులతో మాట్లాడి వార్డుల్లో ప్రతిరోజు నిర్వహిస్తున్న పారిశుధ్యంపై నేరుగా వారినే వివరాలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న డ్రైనేజీల పూడికతీత పనుల సిబ్బందితో మాట్లాడారు. రైలుపేట నందు వారు చేస్తున్న పనులను దగ్గరుండి పర్యవేక్షించారు పూడికతీత పనులను వేగవంతం చేయాలని అలసత్వం వహించకూడదని అన్నారు. పారిశుధ్యం మెరుగుదలకు తీసుకోవలసిన చర్యలను గురించి ప్రజారోగ్య విభాగ అధికారులతో మాట్లాడారు.తాగునీటి సరఫరా గురించి అసిస్టెంట్ ఇంజనీర్ వారితో మాట్లాడారు. వార్డుల నందు స్వయంగా తిరిగి తాగునీటి సరఫరా గురించి ప్రజలనే అడిగి వివరాలు తెలుసుకున్నారు.లీకులను గుర్తించి సత్వరమే వాటిని బాగు చేయాలని సూచించారు.ప్రతిరోజు సాంకేతిక పరీక్షలు ల్యాబ్ నందు చేసిన తదుపరి పూర్తి సురక్షితమని నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే పట్టణానికి తాగునీటి సరఫరా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం రోడ్లపై ఎక్కడా కూడాను చెత్త నిల్వాలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.వారి వెంట శానిటరీ ఇనిస్పెక్టర్ డి. శ్రీనివాసరావు పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

సర్వేలు సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు చెప్పారు. గురువారం కర్లపాలెం సచివాలయం పరిధిలో కార్యదర్శి సునీత ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వే కార్యక్రమాలను ఎంపీడీవో శ్రీనివాసరావు పరిశీలించారు. సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు.

వ్యాపారంలో మెలుకువలు పాటించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వ్యవసాయ విద్యార్థులు వ్యాపార వ్యవస్థాపకులుగా రాణించాలంటే నూతన మెలకువలను నేర్చుకుంటూ ముందుకు సాగాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. కళాశాలలోని తెగుళ్ల శాస్త్ర విభాగంలో పుట్టగొడుగుల పెంపకం మరియు వ్యవసాయ అభివృద్ధిపై ఎస్.టి.విద్యార్థుల కొరకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం మరియు వ్యాపారము నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని వ్యవసాయ విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఎంతో మేలుని చేకూరుస్తుందని అన్నారు. తెగుళ్ల శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి. ప్రసన్నకుమారి అత్యంత ఆరోగ్యదాయకమైన పుట్టగొడుగుల పెంపకంలో సంభవించే ఆటంకాలను, వాటిని ఎదుర్కొనే నైపుణ్యాలను వివరించారు. పుట్టగొడుగుల పెంపకం స్పాన్ తయారీ పాల పుట్టగొడుగుల తయారీ నమూనాలను ఈ శిక్షణా శిబిరంలో ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఆచార్యులు డాక్టర్ కే. సుశీల, డాక్టర్ జి. బిందు మాధవి, డాక్టర్ షేక్ అబ్దుల్ సలాం, డాక్టర్ ఎన్. కిరణ్ కుమార్, డాక్టర్ భరత్ చంద్ర, డాక్టర్ వి. వంశీకృష్ణ ఈ.ఎల్.పి.విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణకు శస్త్ర చికిత్స

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని రాజీవ్ గాంధీ కాలనీలో ఉన్న వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్సలయాన్ని మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి జిల్లా పశు వైద్యాధికారి బి.వేణుగోపాల్‌తో కలిసి పరిశీలించారు. వీధి కుక్కలకు సంతాన ఉత్పత్తి నియంత్రణ శస్త్ర చికిత్సలను ప్రారంభించామని, పట్టణంలోని వార్డుల్లో ఉన్న వీధి కుక్కలను పట్టడం జరుగుతుందని స్నే యానిమల్ సొసైటీ వారు జిల్లా పశు వైద్యాధికారికి, కమిషనర్ కి తెలియచేశారు.శస్త్ర చికిత్సల విధానాన్ని వేగవంతం చేసి పట్టణంలో వీధి కుక్కల బెడద లేకుండా చూడాలని సొసైటీ వారికి కమిషనర్ తెలియజేశారు.

పురుగు మందుల వినియోగంపై శిక్షణ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వ్యక్తిగత భద్రత వస్త్రాలను ధరించడం ద్వారా రైతులు తమ పంట పొలాలలో పురుగుమందులను పిచికారి చేసేటప్పుడు తమ ఆరోగ్యాన్ని తాము పరిరక్షించుకోగలరని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి అన్నారు. కీటక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడిన రైతు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ రైతులు పురుగు మందుల వినియోగంలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కోరారు. కీటక విభాగ అధిపతి డాక్టర్ ఎస్.ఆర్. కోటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు తాము అందజేసిన వస్త్రాలను తప్పనిసరిగా ధరించాలని కోరారు.అంతేకాకుండా పురుగు మందుల పిచికారి విధానంలోని మెలకువలను మరియు సురక్షిత వాడకం విధానాన్ని వారికి వివరించారు. ఎస్సీ-ఎస్టీ నిధుల వినియోగ సమన్వయకర్త, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.సుశీల మనదేశంలో చాలా ప్రదేశాల్లో రైతులు సరైనటువంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన పురుగుమందుల విష ప్రభావానికి గురై అస్వస్థతకు గురవుతున్నారని కొందరు రైతులు విలువైన తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ డాక్టర్ బి.రత్న కుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ రైతులకు పురుగుమందులు వాడే వివిధ పద్ధతులను గురించి తెలిపారు. సూదివారిపాలెం, కొణికి, హనుమాన్ పాలెం, పూసపూడి, ఇడుపలపాడు, అంబటివారిపాలెం,ఇంకొల్లు గ్రామానికి చెందిన 30 మంది రైతులు శిక్షణ పొందిన అనంతరం వారికి వ్యవసాయ క్షేత్రంలో పురుగుమందుల పిచికారీ చేసే విధానాలను ప్రదర్శించి చూపారు. ఈ కార్యక్రమంలో కీటక విభాగ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జమ్ములపాలెం బ్రిడ్జి మెట్లు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని జమ్ములపాలెం బ్రిడ్జి మెట్లు వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసి ప్రత్యేక లైట్లు ఏర్పాటు చేసి నిరంతరం నిఘా వ్యవస్థను బాపట్ల పట్టణ సీఐ రాంబాబు పటిష్టంగా ఏర్పాటు చేశారు. ఇటీవల జమ్ములపాలెం బ్రిడ్జి మెట్లు వద్ద కొందరు యువకులు మత్తు పదార్థాలను ఇంజెక్షన్ రూపంలో శరీరంలోకి ఎక్కించుకుంటున్న దృశ్యాలను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి సంఘటనలు పునవృతం కాకుండా నిఘా వ్యవస్థ పటిష్టం చెసినట్లు తెలిపారు. మత్తు మందు సేవించే వారిని గుర్తించి అటువంటి వారిపట్ల కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విక్రయాలు జరిపే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వడగాల్పులపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - బాపట్ల : పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాల్పులపై ముందస్తుగా తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వడగాడ్పులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రణాళికపై అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రతి మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, షామ్యానాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల లోగా ఎవరు ఎండకు తిరగరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు వినియోగించాలన్నారు. ఒదులుగా ఉండే కాటన్ దుస్తులే ధరించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే గ్లూకోజ్ వంటివి ఇవ్వాలని, తడిగుడతో తుడవాలని, తదుపరి పండ్ల రసాలు, మజ్జిగ వంటి పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే వైద్యం అందించేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలనే విషయాలను ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాల్సి ఉందని ఆయన పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీలో హాస్టల్ డే



విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో హాస్టల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఈసి అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులు నైతిక విలువలు పాటిస్తూ తమ పూర్తి శక్తి సామర్థ్యాలను తమ కెరీర్ అ న్యున్నతకి వెచ్చించాల్సిందిగా విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ సోషల్ మీడియా రాజ్యమేలుతున్న తరుణంలో విద్యార్థినిలు సమయం వృధా చేసుకోకుండా సోషల్ మీడియా జ్యాధ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.ఈ.జి. కె.మూర్తి, డాక్టర్ వి.సాయి కిషోర్ పాల్గొన్నారు.

'పది' మూల్యాంకనంలో మినహాయింపు ఇవ్వాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర- ఒంగోలు : 2025 ఎస్ఎస్‌ఎస్సీ పరీక్షల మూల్యాంకన పత్రాలను ఈ కింద తెలియపరిచిన వారికి మినహాయింపు ఇవ్వాలని ఎస్ టి యు ప్రకాశం జిల్లా పక్షాన జిల్లా విద్యాశాఖను కోరడమైనది. 60 సంవత్సరాల వయసు పైబడిన వారికి,దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి, ప్రిఫరెన్షియల్ క్యాటగిరి నందు ఉన్న ఉపాధ్యాయులకు ఈ పరీక్ష మూల్యాంకనం నందు మినహాయింపు ఇవ్వాలని అలాగే మూల్యాంకన కేంద్రం నందు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని వేసవి తీవ్రంగా ఉన్నందున కూలర్లను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు ఎలాంటి అసౌకర్యం కలి గించకుండా ఉండాలని తగిన సౌకర్యాలు కల్పించాలని ఎస్టీయూ పక్షాన ప్రకాశం జిల్లా పరీక్షల కమిషనర్ అయిన శివశంకర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కే ఎర్రయ్య ఎస్టీయూ సీనియర్ నాయకులు కృపా చంద్రుడు బీసీ గురవయ్య సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.